*Edited by:*
Pedarapu Chenna Reddy



# HERITAGE OF INDIAN HISTORY, CULTURE AND ARCHAEOLOGY

*Edited by:*
Pedarapu Chenna Reddy



77. Hyderabad State Freedom Struggle: The Role of Three Parishads 737
*Dr. Aravind Kumar*
78. Importance of Human Rights Tamilnadu Local Government 743
*Mrs. C. Priyalakshmi*
79. Annie Besant and her Anti-British Activities: A Study 751
*Dr. A. Muneswamy*
80. The Contributions of Personalities (Royal/Kingdoms) in the Evolution and Development of *Bharatanatyam* 759
*Dr. K. Gowthami*
81. Invincible Tradition Visible Culture and Peripheral Identities: A Study of *Akkagarla*-Seven Sister Tradition in South India 773
*Prof. K. Shyamala and Prof. P. Chenna Reddy*
82. Vedic Education Under the Cholas 787
*Dr. S. Chandni Bi*
83. Impacting Social Transformation Through Religious Rights: Aruvippuram Installation of Sree Narayana Guru: A Study 797
*Ms. P.R. Prathibha*
84. Lateral Studies: *Nambutiri, Antarjanam* – Reconsidering and Reforming *Malayala Brahmins* 805
*Mr. G.V. Jinu*
85. Historicity of *Samuhams* in Kollam District 811
*Ms. L.S. Gomathy*
86. Bhaikshuki : A Lesser Known Script of Eastern India 819
*Dr. Jalaj Kumar Tiwari*
87. A Glimpses of the Rock Art Paintings at Mallel in Kadapa District, Andhra Pradesh 825
*Dr. S.V. Sreenivasulu*
88. Ancient Senthan: New Research 831
*Dr. Abdul Rashid Lone*
89. Technology : Transforming the Tourism Industry 851
*Lakshmi Ganti*
*Plates* 857-874

# List of Contributors

A

Dr Abdul Rashid Lone, Assistant Professor, Department of History, University of Kashmir, Kashmir, Cell: 09622499135, Email: rashidlone2000@gmail.com

Mr.R.V.Anil Kumar, Assistant Epigraphist, O/o The Director Epigraphy, PuratatvaBhavan, sankranti circle, Hebbal 2nd stage, Mysore-570017, Karnataka State, Cell: 09731100772, Email: anilkumarrvmahis@gmail.com

Dr. Anuradha Ranade, Principal, DSPM's K.V. PendharkarCollegeC/504, Silver Rasidency, Lal Chowki, Agra Road, Kalyan West, Dist. Thane, Maharashtra. - 421301.Cell : 09820596112., Email : anuradharanade@rediffmail.com

Dr Aravind Kumar, Professor, Dept of History, Archaeology and Culture, Dravidian University Kuppam - 517426, Andhra Pradesh, Cell: 09391029522, Email: aravind19kumar@yahoo.co.in

Dr.Arputharani Sengupta, 59/2B Pratapaditya Road, Alaka Apartment B-32, Kolkata 700 026, Bengal, Cell : 09830639154, Email : arputharani@gmail.com

B

Dr. G. Bhagyalakshmi Ravishankar C/O. Dr. T.S. Ravishankar, Former Director (Epigraphy), Archaeological Survey of India, Sankranti Circle, Hebbal 2nd Stage, Mysuru - 570017, Karnataka State, Cell : 9972837805, Email : tsrepigraphy@gmail.com

C

Dr. S. Chandini Bi, Professor, Department of History, Aligarh Muslim University, Aligarh- 202002, Uttar Pradesh. Cell : 09358003777, Email: chandnibi@gmail.com

Dr. P. Chenna Reddy, Professor, Dean, Chairman: Board of Studies and Head, School of History, Culture & Archaeology, (Former Dean, Academic Affairs. Director: Internal Quality Assurance Cell, Coordinator, Bachupally Campus, and Head, Chairman: Board of Studies, Dept of Culture and Tourism, Former Director A.P. State Archaeology and Museums Govt. of A.P), P.S.Telugu University, Srisailam-518101, Andhra Pradesh Email: chennareddyp@gmail.com. Cell 09440047299, Resi : 040-66883447

D

# 81

# Invincible Tradition Visible Culture and Peripheral Identities: A Study of *Akkagarlu*-Seven Sister Tradition in South India

**Prof. K. Shyamala and Prof. P. Chenna Reddy**

Religion is one of the most powerful, deeply felt and influential forces in human society. It has shaped people's relationships with each other, influencing family. Community, economic and political. As American Scholar Loenard Primiano with an academic background in both religious studies and folklore states, folk religion is an interdisciplinary approach to the study of the religious lives of individuals with special attention to the process of religious belief, the verbal, behavioural and material expressions of religious belief, and the ultimate object of religious belief".[1] The official religion or institutional religion is itself conflicted and not monolithic. The two tiered model of 'folk' and official religion residualises the religious lives of believers and at the same time reifies the authenticity of religious institutions as the exemplar of human religiosity. The religious belief takes as many forms in a tradition as there are individual believers. No individual including members of institutional hierarchies, 'lives an "officially religious life" in a pure unadulterated form'.[2] Folk religion has an essential cognitive aspect. The religion shapes what the adherent knows the world. This knowledge organises the individual's perceptions of the world and serves as a basis for action. The belief in the spirits helps an individual to explain other aspects of life such as why he met with an accident, and why he is ill. The same belief suggests appropriate actions such as necessary prayers to ally himself with good spirits etc. The individual who believes that evil spirits cause illness and the individual who believes that germs cause illness are both acting according to their "knowledge".

The notion of identity asserted within the modernist agenda imagined the perfect human self as rational and autonomous. it equally sought to seek out master theories that encapsulated the truth through meta narratives. The contextual and diverse realities that constitute human existence in


Dr. Subramanyam Dasari is working as a Post-Doctoral Research Associate, University of Illinois Chicago. He obtained PhD in Biotechnology from Dravidian University, Kuppam, on developing diagnostic and prognostic markers in cancer diagnosis and treatment. He is currently working on dietary-based natural products for chemoprevention and therapeutic measures in combating prostate and cervical cancers. He published his work in top tier International journals. He attended several International and National Conferences and has been honored with three Best Presentation awards.
Dr.Lokanatha Valluru obtained his Ph.D., in Zoology from Sri Venkateswara University, Tiurpati, India in 1995. After obtaining Ph.D., he continued as Research Associate (CSIR) in the same University. As a post-doctoral fellow at the University of Texas Medical Branch, Galveston, Texas, USA, he studied the role of MnTBAP a broad spectrum of free radical scavenger on spinal cord injury in the department of neurology and also studied on the kainite receptors by using patch clamp technique in the department of pharmacology. He then joined in the Department of Biotechnology, Dravidian University as Assistant Professor in the year 2008. He is presently Head, Department of Biotechnology, Member BOS in Zoology. To his credit 2 Ph.Ds., and 1 M.Phil. degrees have been awarded in his guidance and currently 04 research scholars are working for Ph.D. programme. His group studying on Human Papilloma Virus (HPV) caused cervical cancer: Biomarkers for diagnosis and treatment. He obtained reasonably good financial support from the DSIR (1 project completed)., U.G.C. (1 project-completed), DST-SERB (2 projects – Completed), DBT (1 on going 2017-'20). He visited several countries like USA, Argentina, Japan, Australia, Malaysia, Maldives, Singapore on academic research assignments.
Prof. W. Rajendra served as a Vice-Chancellor of Sri Venkateswara University, Tirupati and also In-charge Vice-chancellor of Yogi Vemana University, Kadapa. He was a Professor, Division of Molecular Biology, Department of Zoology, Sri Venkateswara University, Tirupati. His main fields of research include Neurochemistry, Toxicology, Toxinology, Recombinant biopesticides and Ethnopharmacology. He was conferred with many prestigious awards such as UGC-BSR Faculty Fellowship, C.V. Raman Birth Centenary Award by Indian Science Congress Association; Best Teacher Award, Government of Andhra Pradesh; Andhra Pradesh Scientist Award, Government of Andhra Pradesh; Fellow of National Environmental Science Academy; Fellow of Andhra Pradesh Akademi of Sciences; Research fellowship by National Medical Research Council, Singapore; Rockefeller Foundation Biotechnology Career Fellowship, USA; Natural Sciences and Engineering Research Council (NSERC) Post-doctoral Fellowship, Canada, and Young Scientist Award by Andhra Pradesh Akademi of Sciences. He has guided 16 students for Ph.D. and 9 students for M. Phil. Degrees. Published 156 research papers. Carried out research projects funded by UGC, DST, CSIR, Rockefeller Foundation and DuPont, USA. Presented 145 papers at National and International conferences/symposia. He worked as a Co-ordinator, DBT-Bioinformatics Infrastructure Facility, Department of Zoology, S.V. University, Tirupati. Worked as Head, Department of Zoology; Dean, College Development Council, S. V. University, Tirupati; Served as a Member, Board of Intermediate Education, Government of Andhra Pradesh; Chairman and Member in Board of Studies of Bioinformatics, Zoology, Microbiology, Molecular Biology, Biotechnology for S.V. University and other Universities. He has also served as a member in various academic administrative committees of Andhra Pradesh State Council of Higher Education, Government of Andhra Pradesh, University Grants Commission, other Universities and Chairman of Peer team of National Assessment and Accreditation Council for the assessment of different universities and Colleges.
Harshwardhan Publication Pvt.Ltd.
At.Post.Limbaganesh, Tq.Dist.Beed-431 126
(Maharashtra) Mob.09850203295
E-mail: vidyawarta@gmail.com
www.vidyawarta.com
ISBN : 978-93-86778-12-3
CERVICAL CANCER : Biomarkers In Diagnosis & Treatment Management
CERVICAL CANCER :
Biomarkers In Diagnosis & Treatment Management
Subramanyam Dasari
Dr Lokanatha Valluru
Prof. W. Rajendra
Harshwardhan Publication Pvt.Ltd.

'ಸೂಜಿಗಲ್ಲು' ಮಹಿಳಾ ಅಧ್ಯಯನ ಸಂಬಂಧೀ ಸಂಶೋಧನಾ ಲೇಖನಗಳ ಸಂಕಲನವಾಗಿದ್ದು ಇದು ತೌಲನಿಕ ಅಧ್ಯಯನಗಳಿಗೆ ನೆರವಾಗುವಂತೆ ಸಾಹಿತ್ಯ, ಸಂಸ್ಕೃತಿ ಸಂಬಂಧೀ ವಿವಿಧ ವಿಚಾರಗಳನ್ನು ಒಳಗೊಂಡಿದೆ. ಕನ್ನಡ ಮಾತ್ರವಲ್ಲದೆ ತಮಿಳು, ತೆಲುಗು, ತುಳುವಿನ ಪೂರಕ ಅಂಶಗಳನ್ನು ಒಳಗೊಂಡಿರುವ ಇಲ್ಲಿನ ಲೇಖನಗಳು ಆಸಕ್ತರಿಗೆ ಅನುಕೂಲಕರವಾಗಿವೆ.

ನಿರಂತರ ಬೋಧನೆ, ಸಂಶೋಧನೆ, ಕಲಿಕೆಗಳಲ್ಲಿ ತೊಡಗಿಕೊಂಡಿರುವ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯಗಳ ಅಧ್ಯಾಪಕರು, ಸಂಶೋಧಕರ ವಿವಿಧ ಹಂತದ ಬರವಣಿಗೆಗಳ ಓದು ಹೊಸ ತಲೆಮಾರಿನ ಸಂಶೋಧಕರಿಗೆ ಈ ಕ್ಷೇತ್ರದಲ್ಲಿ ಆಸಕ್ತಿ ಮೂಡಿಸಿ ಹೊಸ ವಿಚಾರಗಳನ್ನು ಬೆಳಕಿಗೆ ತರಲು ಸಹಾಯ ಮಾಡಬಲ್ಲದು ಎಂಬ ಆಶಯ ನಮ್ಮದು.

ಆಂಧ್ರಪ್ರದೇಶದ ಕುಪ್ಪಂನಲ್ಲಿರುವ ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯದ ಕನ್ನಡ ಭಾಷೆ ಮತ್ತು ಅನುವಾದ ಅಧ್ಯಯನ ವಿಭಾಗದಲ್ಲಿ ಸಹಪ್ರಾಧ್ಯಾಪಕರಾಗಿರುವ ಡಾ.ಜಯಲಲಿತಾ ಹಾಗೂ ಮುಖ್ಯಸ್ಥರಾಗಿರುವ ಡಾ.ಎಂ.ಎಸ್. ದುರ್ಗಾಪ್ರವೀಣ ಅವರು ಈ 'ಸೂಜಿಗಲ್ಲು' ಸಂಶೋಧನಾ ಲೇಖನಗಳ ಸಂಕಲನವನ್ನು ಅಚ್ಚುಕಟ್ಟಾಗಿ ಸಂಪಾದಿಸಿದ್ದಾರೆ. ಅನುವಾದ, ಸಂಶೋಧನೆ, ಸಾಹಿತ್ಯಾಧ್ಯಯನಗಳಲ್ಲಿ ಗಂಭೀರವಾಗಿ ಕಾರ್ಯನಿರ್ವಹಿಸುತ್ತಿರುವ ಸಂಪಾದಕರು ಈ ಹಿಂದೆ ನಮಗಾಗಿ 'ತೆರೆಯ ನೆರಳು' ಸಂಶೋಧನಾ ಲೇಖನಗಳ ಸಂಕಲನವನ್ನು ಸಂಪಾದಿಸಿಕೊಟ್ಟಿದ್ದರು. ಅದನ್ನು ಸಹೃದಯರು ಸ್ವಾಗತಿಸಿದ್ದು ಈ 'ಸೂಜಿಗಲ್ಲು' ರೂಪುಗೊಳ್ಳಲು ಪ್ರೇರಣೆ ನೀಡಿದೆ.

'ಸೂಜಿಗಲ್ಲು' ಸೆಳೆತ, ಆಕರ್ಷಣೆಯ ಪ್ರತೀಕ. ಸ್ತ್ರೀ–ಪುರುಷ ಸಂಬಂಧೀ ವಿಚಾರಗಳು ಸದಾ ಇಂತಹಾ ಸೆಳೆತವನ್ನು ಒಳಗೊಂಡಿರುವಂತವು. ಸಂಶೋಧನೆಯು ನಿರಂತರವಾದ ಪ್ರಕ್ರಿಯೆಯಾಗಿದ್ದು ಸಂಶೋಧನಾ ಫಲಿತವೊಂದರ ಪ್ರಕಟಣೆ ಮುಂದಿನ ಅಧ್ಯಯನಗಳಿಗೆ ದಾರಿಮಾಡಿಕೊಡುತ್ತದೆ. 'ಸೂಜಿಗಲ್ಲು' ಹೊರರಾಜ್ಯದ ಕನ್ನಡ ವಿಭಾಗವೊಂದು ಕನ್ನಡದ ಬೆಳವಣಿಗೆಗೆ ನೀಡುತ್ತಿರುವ ಕೊಡುಗೆಯಾಗಿದೆ.

ಡಾ.ಅಂಕನಹಳ್ಳಿ ಪಾರ್ಥ

ISBN 978-81-947118-6-5

ಸಿದ್ದು ಪ್ರಕಾಶನ
ಅಂಕನಹಳ್ಳಿ, ಬನ್ನಿಕುಪ್ಪೆ ಅಂಚೆ, ಕೈಲಾಂಚ ಹೋಬಳಿ
ರಾಮನಗರ ತಾ/ಜಿಲ್ಲೆ, ಮೊ : 9972010880

ಸೂಜಿಗಲ್ಲು ಡಾ. ಜಯಲಲಿತ, ಡಾ. ಎಂ.ಎಸ್. ದುರ್ಗಾ ಪ್ರವೀಣ್

# ಸೂಜಿಗಲ್ಲು

## (ಕನ್ನಡ ಸಾಹಿತ್ಯ ಮತ್ತು ಮಹಿಳಾ ಸಂವೇದನೆ ಸಂಬಂಧೀ ಸಂಶೋಧನಾ ಲೇಖನಗಳ ಸಂಕಲನ)



ಸಂಪಾದಕರು
ಡಾ. ಜಯಲಲಿತ, ಡಾ. ಎಂ.ಎಸ್. ದುರ್ಗಾ ಪ್ರವೀಣ್

***SUJIGALLU,*** *by:* ***Dr. Jayalalita, Dr. M.S. Durga Praveen,*** *Published by:* ***Siddu Prakashana*** *Ankanahalli, Bannikuppe Post, Ramanagara Talluk, Ramanagara Dist. Cell: 9972010880*

ISNB 978-81-947118-6-5

Paper used: NS Maplitho 70 GSM $^{1}/_{8}$ Demi

ಹಕ್ಕುಗಳು: ಲೇಖಕರದ್ದು
© : Authors

ಮೊದಲ ಮುದ್ರಣ ಮಾರಾಟದ ಹಕ್ಕುಗಳು: ಪ್ರಕಾಶಕರದ್ದು

ಪುಟಗಳು: viii +೧೬೦=೧೬೮
Pages: viii +160=168

ಮುಖಪುಟ: ಗಂಗರಾಜು ಎನ್. ಮತ್ತೀಕೆರೆ

ಪ್ರಥಮ ಮುದ್ರಣ: ಆಗಸ್ಟ್ ೨೦೨೦
First Edition: August 2020

ಬೆಲೆ ರೂ. ೧೪೦-೦೦
Rs. 140-00

**ಮುದ್ರಣ: ಅನ್ನಪೂರ್ಣೇಶ್ವರಿ ಪ್ರಿಂಟರ್ಸ್**
ನಂ. 563, 10ನೇ ಸಿ ಮುಖ್ಯರಸ್ತೆ, 6ನೇ ಬ್ಲಾಕ್, ರಾಜಾಜಿನಗರ, ಬೆಂಗಳೂರು

# వాఙ్మయ వీక్షణి

( తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య విమర్శ వ్యాసాలు )





ఆచార్య
నాగోలు కృష్ణారెడ్డి
ఉద్యోగ విరమణ
ప్రత్యేక సంచిక

సంపాదకులు

డా॥ ఎల్వీకే, డా॥ పి.సి. వెంకటేశ్వర్లు

# వాఙ్మయ వీక్షణి

*(తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య విమర్శ వ్యాసాలు)*

**ఆచార్య ఎస్. కృష్ణారెడ్డి**

**ఉద్యోగ విరమణ ప్రత్యేక సంచిక**

సంపాదకులు : డా॥ ఎల్వీకే, డా॥ పి.సి. వెంకటేశ్వర్లు

మొదటి ప్రచురణ : ఫిబ్రవరి, 2021

సర్వ హక్కులు : సంపాదకులవి

ప్రతులు : 500

ISBN: 978-81-924602-7-7

వెల : 150/-

ముద్రణ : సి.ఎస్. ప్రింటర్స్, తిరుపతి

12. భారత సామాజిక విప్లవ యోధుడు 'మహాత్మాపూలే' 100 - 109
- ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ
13. కార్గిల్ కథలు - దేశభక్తి 110 -122
- ఆచార్య దేవిరెడ్డి విజయలక్ష్మి
14. రాయలసీమ ఆధునిక తెలుగు సాహిత్యం - గ్రామ స్వరూప స్వభావాలు - డా॥ ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి 123 - 127
15. రాయలసీమ ఆధునిక కవిత్వం - రైతు జీవితం 128 - 146
- డా॥ ఎన్. ఈశ్వరరెడ్డి
16. రాయలసీమ సాంఘిక నాటకం - సామాజిక స్పృహ 147 - 154
- డా॥ మూల మల్లిఖార్జునరెడ్డి
17. సామాజిక జీవన చైతన్యం-ఆధునిక కవితాభాష్యం 155 - 159
- డా॥ విజయకుమార్
18. పర్యావరణ పరిరక్షణకై పరితపిస్తున్న ఆధునిక కవిత్వం 160 - 167
- డా॥ వై. సుభాషిణి
19. సాహిత్యం ఆవిష్కరించిన దంపతుల వైఖరి 168 - 170
- డా॥ డి. యువశ్రీ
20. ఆముక్తమాల్యద - శ్రీరంగం ఒక మహాద్భుతం 171 - 174
- డా॥ డి. ఉదయకుమారి
21. తెలుగు నవలలో గిరిజనుల ఆచారాలు, నమ్మకాలు 175 - 180
- డా॥ కె. వెంకటరమణ
22. కాళిదాసు కవిత్వం - సంస్కృతీ ప్రియత్వం 181 - 194
- డా॥ వి. పళని
23. తెలుగు కథ - ప్రపంచీకరణ చిత్రణ 195 - 199
- డా॥ యం. హరికృష్ణ
24. ఓనమాల పుట్టుక - డా॥ వి. కృష్ణవేణి 200 - 203

# తెలుగు కథ - ప్రపంచీకరణ చిత్రణ

డా. యం. హరికృష్ణ
ఎడిటోరియల్ అసిస్టెంట్
ప్రచురణల కేంద్రం
ద్రావిడ విశ్వవిద్యాలయం
కుప్పం - 517426

ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో అన్ని దేశాలూ, ప్రాంతాలూ సమాన సమగ్రాభివృద్ధిని సాధించడానికిగానూ చేపట్టిన ఒక ప్రయోగమే ప్రపంచీకరణ. ఈ ప్రక్రియద్వారా దేశాలు వేగంగా అనుసంధానమవ్వవచ్చు. "ప్రపంచవ్యాప్తంగా విస్తరించివున్న ఆర్థిక వ్యవస్థలు, పరిశ్రమలు, మార్కెట్లు, సంస్కృతులు, విధానాల రూపకల్పన అన్నీ సమ్మిళితం కావడమే ప్రపంచీకరణ" అని బ్రిటన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక నిర్వచించింది. ప్రపంచీకరణద్వారా అన్ని దేశాలూ తమ ఉత్పత్తులను మార్కెట్ ఉన్న దేశాల్లో అమ్ముకుని ఆర్థికంగా బలపడవచ్చు. అలాగే, ఏదేశంలోనైనా ఉపాధి లేదా ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవచ్చు.

అయితే మంచి ఉద్దేశ్యంతో ఏర్పడిన ప్రపంచీకరణ లక్ష్యం నెరవేరకపోగా, ఎన్నో వికృత పార్శ్వాలు వెలికి వచ్చాయి. వలసవాదుల పోటీ తట్టుకోలేని అనేక స్థానిక పరిశ్రమలు మూతబడ్డాయి. వ్యవసాయం దెబ్బతిన్నది. అనేకమంది ఉపాధి కోల్పోయారు. కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చాలా దేశాలు దీని ప్రభావాన్ని చవిచూశాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనజీవనం ఒడిదుడుకులకు లోనైంది. అభివృద్ధి చెందిన దేశాల తాకిడికి ఈ దేశాల్లోని అన్ని రకాల వనరులూ దోపిడీకి గురయ్యాయి.

ప్రపంచీకరణలోని వికృతపార్శ్వాన్ని, దాని ముప్పును ముందుగా గుర్తించింది సమాజంలోని మేధోవర్గం. వీరిలో రచయితలు ప్రధానంగా తమ రచనల ద్వారా సమాజాన్ని హెచ్చరించడం ప్రారంభించారు. తమ కథలు, నవలలు, కవితల్లో వారు ఈ విషయాన్ని ప్రస్ఫుటంగా పేర్కొన్నారు. ప్రపంచీకరణ ప్రభావంవల్ల సమాజంలో వచ్చిన మార్పులను ప్రస్తావిస్తూ, రాబోతున్న ముప్పును గురించి ముందుగానే హెచ్చరించారు.

భారతదేశం సరళీకరణకు ద్వారాలు తెరిచి మూడు దశాబ్దాల కాలం గడుస్తోంది. తెలుగునాటికి కూడా ఈ ప్రపంచీకరణ అప్పుడే వ్యాపించింది. ఈ మూడు దశాబ్దాల నుంచీ కూడా సాహితీకారులు ప్రపంచీకరణపై వ్యతిరేకతనే కనబరిచారు. కవిత్వంలో ఈ వైఖరి మరింత స్పష్టంగా కనిపించింది. కథా సాహిత్యంలో మాత్రం ప్రతికూలతలు, అనుకూలతలను రెంటినీ ప్రస్తావించారు.

తెలుగు కథ సమాజంలో, కుటుంబ సంబంధాలలో గ్లోబలైజేషన్ వల్ల వస్తున్న పరిణామాలలోని మంచినీ, చెడునూ రెండింటినీ చిత్రించింది. ప్రపంచీకరణ స్థానిక సంస్కృతీ సంప్రదాయాలపైన చూపే ప్రతికూల ప్రభావాలను వారు ప్రస్తావించారు. దీనివల్ల స్థానిక సమాజం ఎదుర్కొన్న వైపరీత్యాలను కూడా వారు ప్రస్తావించారు. దీనిపై 'గ్లోబలైజేషన్' అన్న పుస్తకంలో గుడిపాటి "సంపన్న దేశాల ఆర్థిక, రాజకీయ, సామాజిక జీవిత నమూనాల్ని మనమీద రుద్దడమే గ్లోబలైజేషన్ పని. కనుకనే సామ్రాజ్యవాదం కన్నా ప్రమాదకరమైంది గ్లోబలైజేషన్. సామ్రాజ్యవాదం మన ఆర్థిక వ్యవస్థను మాత్రమే చిన్నాభిన్నం చేసింది. మన జీవితాల్లోకి పెద్దగా జొరబడలేదు. అప్పుడు కూడా వాళ్ళ సరుకులతో పాటు వాళ్ళ సంస్కృతులు మనదేశంలోకి దిగుమతయినా వాటి ప్రభావం కొంతవరకే పరిమితం. కాని గ్లోబలైజేషన్ మన ప్రపంచాన్నే ధ్వంసం చేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే సామ్రాజ్యవాదపు వికృతరూపం గ్లోబలైజేషన్" అన్నారు.

1990వ దశకం నుండి జనజీవితాల్లోకి నూతన ఆర్థిక విధానాల చొరబాటు మొదలైంది. దీని ప్రభావం ముందుగా మధ్యతరగతి ప్రజలపైన, పేదలపైన పడింది. వ్యవసాయం, విద్య, వైద్యం, వివిధ వృత్తులపైన తీవ్ర ప్రభావాన్ని చూపింది. సమసమాజంలో జరుగుతున్న పెను మార్పుల్ని, మన కళ్ళముందు విజృంభిస్తున్న ప్రపంచీకరణ వైపరీత్యాలను తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల రచయితలు బలంగా, లోతుగా విశ్లేషించి కథలు రాశారు.

తెలుగులో ప్రపంచీకరణ కథాసాహిత్యం ఎప్పుడు మొదలైంది? మొదటి కథేంటి? ఎవరు రాశారు? అన్న ప్రశ్నలు రాకమానవు. అయితే ఏది అకస్మాత్తుగా ఊడిపడదు. అలాగే ప్రపంచీకరణ కథా ఊడిపడలేదు. దానికంటూ ఒక పరిణామం వుంది. కాలంతోపాటే సమాజం, సమాజంతో పాటే సాహిత్యం. నా దృష్టిలో స్పష్టాస్పష్టంగా గ్లోబలైజేషన్‌ను చిత్రించిన తొలి కథ అల్లం రాజయ్య రాసిన

'మనిషి లోపలి విధ్వంసం". ఈ కథ 21 ఏప్రిల్ 1989న ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితమైంది. ఈ కథలో ఒక రైతు జీవితం ఎలా విధ్వంసమైందో, దాని కారకులెవరో రచయిత ఎంతో చక్కగా చిత్రించారు. ఇదే కథకు నేపథ్యం రాస్తూ అల్లం రాజయ్య "ప్రజలకు పనికిరాని విధ్వంసకర పంటలే కాదు విధ్వంసకర వ్యవసాయ ఉత్పత్తి విధానం, మార్కెట్లు, ఖనిజాలు, రాళ్ళు, సమస్త వనరులతో సహా పెకలించుకుపోయే ఉత్పాతం ప్రపంచవ్యాప్తంగా గ్లోబలైజేషన్ పేర చుట్టుముట్టి ఉన్నది" అంటారు.

అల్లం రాజయ్య కథ రాసిన రెండు సంవత్సరాలకి మనదేశంలో ప్రపంచీకరణ మొదలైంది. అయితే ఆర్థిక సరళీకృత విధానాల వల్ల పేదవారి జీవితాల్లో కలిగిన మార్పును చిత్రించిన కథ మాత్రం అట్టాడ అప్పల్నాయుడు రాసిన "భద్రయ్య". ఈ కథ 'నాగావళి' కథల సంకలనంలో 9 నవంబర్ 1995న ప్రచురితమైంది. ఈ కథలో ఒక సన్నకారు రైతు భద్రయ్య భూమినమ్ముకొని పట్నంచేరి బేల్దారీగా, ఒక కంపెనీకి వాచ్‌మెన్‌గా, చివరికి బడ్డీకొట్టు యజమానిగా మారతాడు. ఊరు పెరిగిపోయి పట్నంగా మారే క్రమంలో బడ్డీకొట్ల స్థానంలోకి షాపింగ్ కాంప్లెక్సులు రావడంతో బడ్డీకొట్ల వారి జీవనం ఎలా ధ్వంసం అవుతుందో ఈ కథ చిత్రీకరించింది. ఈ కథకు నేపథ్యం రాస్తూ అట్టాడ అప్పల్నాయుడు ఇలా అంటారు. "సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో బార్లా తెరిచిన మార్కెట్ ద్వారాల గుండా - ఈ దేశం నలుమూలలకీ సామ్రాజ్యవాద, బహుళజాతి బడా వ్యాపారం చొరబడిపోయింది రకరకాల రూపాలలో! అవి చివరికి ఈ దేశ సంక్షేమాన్ని అయిదేళ్ళకోసారి ఓట్ల నినాదంగా మిగిల్చి, పాలకవర్గాల వారినీ అస్వతంత్రుల్ని చేస్తున్నాయి. హైటెక్ రూపంతో కన్పించే అభివృద్ధి నిజానికి అశేష ప్రజానీకానికి గానీ, దేశానికి గానీ చెందడం లేదు. గనుకనే ప్రజలు సరళీకృత ఆర్థిక విధానాలని వ్యతిరేకిస్తూ ఆందోళనలు నడిపారు. ఈ రోజుకీ వ్యతిరేకిస్తున్నారు. భారీ పెట్టుబడుల ప్రవేశంతో జరుగుతున్న విధ్వంస దృశ్యాన్ని - బడ్డీకొట్టు వాని బ్రతుకు నుంచి కథగా చెప్పాలి. అప్పుడు ఆ కథ వర్తమానానికి ఉపకరిస్తుంది. అదిగో, ఆ ఆలోచనల్తో తిరిగి, తిరిగి అక్షరరూపానికి దిగేను. అప్పుడు "భద్రయ్య" పుట్టాడు అలా. తెలుగులో ప్రపంచీకరణ కథ మొదలైంది."

'మనిషి లోపలి విధ్వంసం', 'భద్రయ్య' కథల తర్వాత ప్రపంచీకరణ చిత్రణతో

అనేక కథలు వచ్చాయి. విశాలాంధ్ర బుక్‌హౌస్ "గ్లోబలైజేషన్" పేరుతో ఒక కథాసంపుటిని వెలువరించింది. ఏది ఏమైనప్పటికీ ప్రపంచీకరణ నేపథ్యంలో కథాసాహిత్యం 2000 సంవత్సరం తర్వాతనే విరివిగా వచ్చింది.

ప్రపంచీకరణ ఫలితంగా ప్రపంచ మార్కెట్లపై, ఉత్పత్తులపై బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం పెరిగింది. విదేశీ కంపెనీలు వచ్చి దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను కొల్లగొట్టాయి. ఈ పరిస్థితిని ఓల్గా రచించిన 'కోకాకోలా' కథలో చూపించారు. విదేశీ కంపెనీలో లాభాలు విదేశాలకు వెళతాయి. ఇలాంటి దృక్పథంతోనే మహమ్మద్ ఖదీర్‌బాబు "పెండెం సోడా సెంటర్" కథ రాశారు. దేశీయ శీతల పానీయాల స్థానంలోకి చేరిన విదేశీ శీతల పానీయాలు కొన్ని వందల కోట్ల సంపాదనను కొల్లగొడుతూ విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ రెండు కథలూ కూడా విదేశీ శీతల పానీయాల మీద వచ్చినవే.

సరళీకరణ విధానాల తర్వాత పారిశ్రామిక విధానంలో మార్పు వచ్చింది. ప్రపంచీకరణ ద్వారా ప్రైవేటీకరణ జోరు కొనసాగుతోంది. ప్రభుత్వం అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి ప్రయత్నిస్తోంది. ఈ పారిశ్రామిరంగ పరిస్థితినీ, ఫ్యాక్టరీలు మూతపడటంతో కార్మికుల బాధలను వివరించే కథ గొరుసు జగదీశ్వరరెడ్డి రాసిన 'బతుకుగోస' ఈ క్రమంలోనే సురేష్ రాసిన 'టైటానిక్', సోమరాజు సుశీల రాసిన 'చిన్న పరిశ్రమలు – పెద్ద కథలు' ఇలా అనేక కథలు వచ్చాయి.

ప్రపంచీకరణ పైన చెప్పిన రంగాల్లోకే కాకుండా వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, విద్యుత్, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, మీడియా ఇలా సమాజంలోని అన్ని రంగాలలోకీ ప్రవేశించింది. వీటన్నింటిలో జరిగిన మార్పులను తెలుగు కథ చిత్రించింది. అవి పంజాల జగన్నాథం 'మట్టి మనుషులు' (మట్టి వాసనలు), బి.ఎస్.రాములు 'వేపచెట్టు', కొండవీటి సత్యవతి 'వైరస్', పెద్దింటి అశోకకుమార్ 'కీలుబొమ్మలు', నల్లూరి రుక్మిణి 'కథ పాతదే", కె. రామచంద్రమూర్తి 'చెక్', గీతాంజలి 'కథ 2020', పెద్దింటి అశోక్‌కుమార్ "ఊటబాయి", సుంకోజి దేవేంద్రాచారి 'అన్నంగుడ్డ', సానరాయి, బాకీ, కడగొట్టోళ్లు', వారాల కృష్ణమూర్తి 'పారాహుషార్', దార్ల రామచంద్రం 'కిర్రు చెప్పులు', గద్దొచ్చె... కోడిపిల్ల', జాతశ్రీ 'ఆర్తారావం, కుట్ర, అగ్గి తుఫాను', సి.వెంకటేష్ 'గ్లోబల్ గ్రామం', ఖదీర్‌బాబు

...వర్ లేదు, న్యూ బాంబే టైలర్స్', ముదిగంటి సుజాతారెడ్డి 'నిశ్శబ్దం! నిశ్శబ్దం', ...జగన్నాథం 'పైపని', గంటేడ గౌరునాయుడు 'తిరుగుడు గుమ్మి', ఆసరలు, ...తిరుగుతున్న నేల, శాంతి నారాయణ 'రతనాల సీమ', డా. వి. చంద్రశేఖర్ ... 'అప్పు-పులి మరికొన్ని కథలు', సలీం 'రూపాయి చెట్టు', బండి నారాయణస్వామి 'తెల్ల దయ్యం', ముదిగంటి సుజాతారెడ్డి 'జవాబులేని ప్రశ్నలు, ... దృశ్యం', బిర్రా రాములు 'గెలుకెందుకు', కాసుల ప్రతాపరెడ్డి 'శిథిలం', ... పద్మ 'సాలభంజిక, ప్రకంపనం, ఇన్స్టంట్ లైఫ్', ఓల్గా 'మార్పు, ఓ పెళ్ళి ... సారీ జాఫర్', కె.వి.నరేందర్ 'ఇల్లు, ఉసుళ్ళు, బందలు, బర్రె', వి.ఆర్.రాసాని ... తారలు, చావుకూడు, ఎన్కౌంటర్', శిరంశెట్టి కాంతారావు 'మట్టితాళ్ళ ...', బిల్లిల బాలాజీ తమ్ముడి ఉత్తరం, సిక్కెంటిక; మొదలైనవి ఇలా చెప్తూ పోతే ... కథలు అనేక కోణాలలో ప్రపంచీకరణ వికృత రూపాన్ని చిత్రించాయి.

పై కథలన్నీ ప్రపంచీకరణను వ్యతిరేకిస్తూ రాసినవే, కానీ నేడు మనజీవనం ప్రపంచీకరణలో భాగమైపోయింది. అందుకే బి.ఎస్.రాములు ఇలా అంటారు... "గ్లోబలైజేషన్ దుష్ఫలితాలను గురించి ఆందోళన, అలజడి ఉన్నంతగా దాని గురించి అధ్యయనం లేదు. గ్లోబలైజేషన్‌ను వ్యతిరేకిస్తున్న వారిలో అధిక శాతం ...కి మానవుల వేదనలకు స్పందించి మానవతా దృక్పథంతో మాట్లాడుతున్నారు ...కి తగినంత శాస్త్రీయ అవగాహన లేదనే చెప్పాలి". తెలుగులో గ్లోబలైజేషన్‌పై వచ్చిన కథలన్నీ కూడా ఇలా వేదనలకు స్పందించి వచ్చినవే. గ్లోబలైజేషన్ వల్ల వచ్చిన వేదన తర్వాతి జీవితాన్ని తెలుగు కథకులు మరింత వివరంగా చిత్రించాల్సిన అవసరం ఉంది. అలా చిత్రించినప్పుడే ప్రపంచీకరణపైన నాటినుంచి నేటివరకూ సంపూర్ణమైన అవగాహన వచ్చే అవకాశం వుంటుంది.

**ఆధార గ్రంథాలు :**

1. హెచ్.ఇ. బేట్స్, ద మోడరన్ షార్ట్‌స్టోరీ, ది రైటర్, బోస్టన్, 1972.
2. విహారి, కథానికా రచన, మెళకువలు వ్యాసం, కథానిక- పాఠాలు, అరసం, మే 2016
3. వల్లంపాటి వెంకటసుబ్బయ్య, కథాశిల్పం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1995.
4. అన్నంగుడ్ల కథాసంపుటి, సుంకోజి దేవేంద్రాచారి, యుక్త ప్రచురణలు, ఫిబ్రవరి 2007

# మహాభారతం - సమకాలీనత

# MAHAABHARATHAM-SAMAKAALEENATHA



సంపాదకుడు మరియు ప్రచురణకర్త

**డా॥ వైరాగ్యం ప్రభాకర్,**

కవి, రచయిత, శతాధిక కరపత్ర రూపకర్త

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్

**MAHAABHARATHAM-SAMAKAALEENATHA**

Editor : **Dr. Vairagyam Prabhakar,** Telugu Bhasha Vibhushan
Poet, Writer
India Book of Records Holder,
Telugu Book of Records Holder

ISBN No : **978-93-5419-873-1**

First Edition : October 2020

© : Editor

Copies : 500

Price : 500-00

Published By : Dr. Vairagyam Prabhakar
H.No: 2-102,
SITHARAMPUR
KARIMNAGAR - 505002

Cover Design : Lolakapuri Narender
Cell : 9866099054

D.T.P. : V. Harish
Cell : 9059522519

**Printed at** : KARSHAK ART PRINTERS
Vidyanagar, Hyderabad 500 044.

# విషయ సూచిక


| సం. | అంశము | పేజి నెం. | వ్యాసకర్త పేరు |
|---|---|---|---|
| | కృతజ్ఞతలు | i | డా. వైరాగ్యం ప్రభాకర్ |
| | మహాభారతం - సమకాలీనత - నా భావన | iii | డా.విస్తాలి శంకరరావు |
| | మహాభారతంలో వివిధ పాత్రల కరదీపిక | vi | డా. దార్ల వెంకటేశ్వరరావు |
| | శుభాశంసన | ix | ప్రాచార్య శలాక రఘునాథశర్మ |
| 1. | మహాభారతం - భీష్మాచార్యులు | 1 | చిపుకుల శ్రీలక్ష్మి |
| 2. | మహాభారతం - ధర్మరాజు పాత్ర వైశిష్ట్యం | 10 | డా.కొయ్యా శ్రీనివాసులు |
| 3. | గాంధారి వ్యక్తిత్వం - సమకాలీనత | 15 | డా.గుంటుపల్లి గౌరి |
| 4. | సుధేష్ణ | 19 | డా.బల్లూరి ఉమాదేవి |
| 5. | మహాభారతంలో శకుని పాత్ర | 24 | ఓగన్న దేవనపల్లి |
| 6. | మహాభారతంలో ఘటోత్కచుడు | 26 | డా.తోట వెంకటస్వామి |
| 7. | పాండురాజు | 31 | డా.మూల మల్లికార్జునరెడ్డి |
| 8. | స్వర్గ లోకాధిపతి దేవేంద్రుడు | 35 | చింతపట్ల వెంకటరమణాచారి |
| 9. | సైంధవుడు | 38 | ఆరెకటికె నాగేశ్వరరావు |
| 10. | మహాభారతంలో సూర్యుని పాత్ర | 41 | ఆవలకొండ అన్నపూర్ణ |
| 11. | మహాభారతంలో శ్రీకృష్ణుని పాత్ర | 44 | జుంతుల సుచరిత |
| 12. | భారతంలో సవ్యసాచి అర్జునుడు | 47 | తులసీ రామానుజాచార్యులు |
| 13. | మహాభారతంలో జనమేజయుడి పాత్ర | 51 | ఎన్. అజయ్‌కుమార్ |
| 14. | శిశుపాలుడు - మహాభారత పరిచయం | 53 | పి.పార్వతి |
| 15. | అఖిల విద్యాగురుండు వేదవ్యాసుడు | 55 | కె.గీతాశైలజ |
| 16. | మహాభారతంలో దమయంతి | 60 | డా. సి.ముత్యాలప్ప |
| 17. | దుర్వాస మహాముని | 64 | డా.తిరుమల ఆముక్తమాల్యద |
| 18. | పరీక్షిత్తు | 68 | వి.అన్నపూర్ణ |
| 19. | ఏకలవ్యుడు | 71 | యం.మాధవి |
| 20. | భారతములో బకాసుర వధ - సమకాలీనత | 76 | నకరబోయిన రాము |
| 21. | మహాభారతములో భీముడు - సమకాలీనత | 79 | డా.అంగటి పైడిరాజు |
| 22. | రుక్మిణీదేవి | 82 | భీమవరపు జ్యోతి |
| 23. | బలరాముడు | 85 | డా. దన్నాన అప్పలనాయుడు |
| 24. | ఉత్తమ దంపతులు నలదమయంతులు | 87 | వేంకటలక్ష్మి గాయత్రి రేగులగడ్డ |
| 25. | భారతంలో యువకిశోరం అభిమన్యుడు | 96 | డా.గిడ్డి వెంకటరమణ |

# మహాభారతంలో ఘటోత్కచుడు

డా॥ తోట వెంకటస్వామి, సహాయ సంపాదకులు, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం 94926 31323

**ఉపోద్ఘాతం**

మహాభారతంలో ప్రధాన కథ కంటే దాని అనుబంధ కథలు, వచ్చిపోయే పాత్రలే చాలా ఆసక్తికరంగా ఉంటాయి. అందులో ఘటోత్కచుని పాత్ర బహు పసందుగా ఉంటుంది. ఘటోత్కచుడు అంటే కుండమాదిరిగా పైకి లేచిన వెంట్రుకలు కలవాడు అని అర్థం. మహాభారతంలోని ఘటోత్కచుని పాత్ర ప్రాధాన్యతను వివరించడమే ప్రస్తుత వ్యాస ఉద్దేశం.

లాక్షాగృహ దహన ప్రమాదంనుంచి బయటపడిన పాండవులు, కుంతీదేవి అడవుల్లోనుండగా, హిడింబాసురుడికి, భీముడికి యుద్ధం జరిగింది. భీముడు హిడింబుణ్ణి వధించాడు. హిడింబుడి సోదరి హిడింబి భీమసేనునిపై మరులుగొన్నది. హిడింబ కమలపాలిక అని ఆమె భీముని సేవించి మహాబలవంతుడైన కొడుకును కంటుందని వ్యాసమహర్షి చెపుతాడు. కుంతీదేవి, సోదరుల అనుమతితో భీముడు హిడింబిని వివాహమాడాడు. అప్పుడు పాండవులు శాలిహోత్రుడి ఆశ్రమంలో ఉండగానే హిడింబకు సద్యోగర్భాన భీకర రూపుడైన కొడుకు పుట్టాడు.

*చ. "నరవరుఁడైన భీమువలనం బ్రభవించె హిడింబకున్ సుతుం,*
*దురుతర భీమ రూపుఁడు ఘటోత్కచ నాముఁడు విస్ఫుర ద్భుయం,*
*కర వదనంబు శంకునిభకర్ణములున్ వికృతాక్షులుం బయో,*
*ధరవరవర్ణమున్ వికటదారుణదంష్ట్రలు నొప్పుచుండఁగన్."*

మ.భా. ఆ.ప. షష్ఠాశ్వాసము -235

ఘటోత్కచుడు పుట్టుకతోనే భయంకరమైన ముఖంతో, మోడువంటి చెవులతో, వికారాలైన కన్నులతో, నల్లని రంగు, హెచ్చుతగ్గులై భయంకరాలైన కోరలూ, భీతిగొల్పే పెద్ద దేహం కల ఘటోత్కచ నామధేయుడు కుమారుడు ఒకడు హిడింబి సద్యోగర్భం (అప్పటికప్పుడు కలిగే గర్భం)లో పుట్టాడు. ఈ వర్ణన చూస్తే ఋగ్వేదంలో ఆర్యులు ద్రావిడులను వర్ణించిన వర్ణనతో సమానంగా ఉంది. దీనిని బట్టి హిడింబ ద్రావిడ స్త్రీ అని చెప్పవచ్చు.

ఈ విధంగా అప్పటికప్పుడు కలిగిన గర్భంలో తనకు ఇచ్చ వచ్చిన రూపాన్ని ధరించగల వాడైన ఘటోత్కచుడు పుట్టి తత్క్షణమే నవయౌవనం, వివిధ శాస్త్రాలలో నైపుణ్యం కలవాడై, అపరిమిత రాక్షస పిశాచబలంతో కూడి తల్లిదండ్రులకు, కుంతీదేవికి నమస్కరించాడు. పాండు కుమారులకు మొదటి సంతానం కావడం చేత కొంతకాలం తల్లిదండ్రులతో శాలిహోత్రుడి ఆశ్రమంలోనే ఉన్నాడు. తర్వాత ఘటోత్కచుడు వారిని వీడి తన భూత ప్రేత పిశాచ గణాలకు నాయకత్వం వహించేందుకు తల్లితో వెళ్ళిపోయాడు. అవసరమైనప్పుడు తనను స్మరిస్తే తక్షణం ప్రత్యక్షమై కార్యాలు నెరవేరుస్తానని చెప్పి ఉత్తర దిక్కుగా వెళ్ళిపోయాడు.

**గుణగణాలు**

హిడింబ అనే దైత్యకాంతకు జన్మించిన ఘటోత్కచుడు అతిరథుల కంటే గొప్పవాడు. అతడు తన జనకుడైన భీముడితో సమానుడు. రాక్షసులకు నాయకుడు. తన మాయా మహిమచేత శత్రువులను ఓడించగల గొప్ప ఇంద్రజాలికుడు. ధృతరాష్ట్రుని మాటల్లో చెప్పాలంటే ఘటోత్కచుడు మాయా బలం దానికితోడు భుజబలం కలిగిన మహావీరుడు. ఘటోత్కచుని వద్ద రాక్షస సైన్యం ఎక్కువ. ఘటోత్కచుడు ఎవరికీ లొంగేవాడు కాదు. ఘటోత్కచుడు ఆత్మాభిమానం, స్వతంత్ర ఆలోచన కలిగినవాడు కావటం చేత పాండవుల చెంత ఎక్కువకాలం ఉండలేకపోయాడు. ఒకానొక సమయంలో సాక్షాత్తు భగవత్ స్వరూపుడైన శ్రీకృష్ణుడే ఘటోత్కచుడి భయంకర ప్రవర్తనకు భయపడిపోయాడు. ఘటోత్కచుడి మరణానికి కృష్ణుడు ఆనందపడ్డాడు అంటే అతడు ఎంతటి గొప్ప వీరుడో మనం అర్థం చేసుకోవచ్చు. అరణ్యవాసంలో పాండవులకు వచ్చిన అనేక ఆపదలనుంచి రక్షించిన మంచి సహృదయతగలవాడు. పుట్టినది మొదలు చనిపోయేంతవరకు పాండవులకు రక్షగా నిలిచిన గొప్ప వ్యక్తిత్వం ఉన్నవాడు ఘటోత్కచుడు. పుట్టింది రాక్షస అంశే అయినా తనను స్మరించినవారికి తక్షణ సహాయం అందించడంలో మేటి ఘటోత్కచుడు. కురుక్షేత్ర యుద్ధంలో కౌరవసైన్యాన్ని మట్టి కరిపించడానికి ఘటోత్కచుడు ఒక్కడే చాలు. "ఘటోత్కచుడు మరో రావణాసురుడని, కర్ణుని చేతిలో ఘటోత్కచుడు చావకపోయినట్లయితే అతన్ని నేను చంపవలసి వచ్చేదని, దానికి కారణం ధర్మద్వేషం, హరిద్వేషం ఘటోత్కచుని నరనరాలలో జీర్ణించుకుని ఉండటమే" అంటాడు కృష్ణుడు.

కర్ణుడి ద్వారా పాండవులకు ముఖ్యంగా అర్జునుడికి ముప్పు రాబోతుందన్న విషయాన్ని ముందుగానే గ్రహించి ఆ ఆపదనుండి పాండవులను రక్షించడానికి వ్యాసమహర్షిచేత సృష్టించబడ్డ పాత్రే ఘటోత్కచుని పాత్ర.

కురుక్షేత్ర సమరంలో మాయాయుద్ధ ప్రవీణుడైన ఘటోత్కచుడు పాండవపక్షానికి సహాయపడ్డాడు. భీష్ముడి నాల్గవనాటి యుద్ధంలో ఘటోత్కచుడు భగదత్తుడిని ఎదుర్కొన్నాడు. అతడి ఏనుగు సుప్రతీకం యొక్క మదమణచి, అది పారిపోయేటట్లు చేసాడు. అప్పుడు కౌరవసేన చికాకు పడింది. ఘటోత్కచుడు విజృంభించి దుర్యోధనుని పట్టు కొనేందుకు లంఘించాడు. ఆ ప్రమాదాన్ని గమనించిన భీష్మ ద్రోణులు ఒక్క పరుగున వచ్చి ఘటోత్కచుడిని నిలువరించారు. సూర్యాస్తమయమైంది. కౌరవ సేనల దీనావస్థ చూచి భీష్ముడు యుద్ధ విరమణ సూచన చేసాడు. నాల్గవనాటి యుద్ధం ముగిసింది.

ఏడవనాటి యుద్ధంలో ఘటోత్కచుడు భగదత్తుని విజృంభణను అడ్డుకొని అతడి మదపుటేనుగు సుప్రతీకాన్ని నిలువరించి పాండవ బలగాలు చిందరవందర కాకుండా చేసాడు. ఘటోత్కచుడికి మరో రాక్షసవీరుడు నముచి తోడయ్యాడు. ఇద్దరు కలిసి భగదత్తుణ్ణి, అతని మదపుటేనుగు సుప్రతీకాన్ని ఎదిరించారు. ఇరువురి మధ్య భీకరమైన పోరాటం జరిగింది.

ఎనిమిదవనాటి యుద్ధంలో తన సోదరుడు ఇరావంతుడు (అర్జునుడు - ఉలూచిల కొడుకు) మరణించడం చూచిన ఘటోత్కచుడు విజృంభించాడు. అతడి ధాటికి కురుసేనలు చెల్లాచెదురై పోయాయి. తన శూలంతో ఘటోత్కచుడు శత్రుసేనలోని ఏనుగులను, గుర్రాలను, రథాలను భటులను పర్యనాశనం చేసాడు. అతన్ని అడ్డుకొనేందుకు వంగ దేశాధీశుడు తన గజ బలగాలతో వచ్చాడు. ఆ ఏనుగులను ఘటోత్కచుడు చీల్చి చెండాడాడు. దుర్యోధనుడు వచ్చి ఘటోత్కచుణ్ణి అడ్డుకున్నాడు. దుర్యోధనుడిపై ఘటోత్కచుడు శక్తి ఆయుధాన్ని ప్రయోగించాడు. అది దుర్యోధనుడికి అడ్డుగా నిలిచిన వంగదేశాధీశుడి మదపు టేనుగుకు తగిలి అది నేలకూలింది. అప్పుడు దుర్యోధనుడు ఒంటరి వాడయ్యాడు. వెంటనే ద్రోణ, కృపాశ్వత్థామాదులు పన్నెండు మంది వచ్చి దుర్యోధనుడికి రక్షణకవచంగా నిలిచారు. ఘటోత్కచుడు ఆ పన్నెండు మంది అతిరథ మహారథులతోనూ భీకరమైనపోరు సలిపాడు. తన మాయాయుద్ధ ప్రభావంతో వారినందరిని చీకాకు పరిచాడు. ద్రోణ, కృప, అశ్వత్థామ, చిత్రసేన, బృహద్బల, బాహ్లిక, సోమదత్త, వికర్ణ, దుర్యోధనాదులను చావబాదాడు. తన మాయాబలంతో వారంతా నేలపై పడిపోయిటట్లు చేసాడు. భగదత్తుడు సుప్రతీకాన్ని అధిరోహించి వచ్చి ఘటోత్కచుడితో తలపడ్డాడు. ఇరువురి గజబలగాలకు ముమ్మరమైన యుద్ధం జరిగింది.

పదవనాడు భీష్మవధ లక్ష్యంగా యుద్ధం సాగింది. అప్పుడు జరిగిన సంకుల సమరంలో ఘటోత్కచుడు దుర్ముఖుడితో పోరు సలిపాడు. చివరకు సూర్యాస్తమయానికి అర్జునుడి చేతిలో భీష్ముడు నేలకొరిగాడు. పాండవ బలగాలు సంబరపడ్డాయి.

కర్ణుడు పాండవుల విజయోత్సాహానికి క్రుద్ధుడై విజృంభించి పాండవసేనలను తరుముతూ దొరికిన వారిని దొరికినట్లు చంపసాగాడు. ఆ సమయంలో కృష్ణుడు "అర్జునా! రాత్రులందు రాక్షసులకు బలం ఎక్కువ కనుక నీవు ఇప్పుడు ఘటోత్కచుడిని పంపి కర్ణుడిని నిలవరించటం ఉత్తమం. మాయా విద్యాప్రవీణ్యుడు, దివ్యాస్త్ర సంపన్నుడైన ఘటోత్కచుడు కర్ణుడిని నిలువరించగల సమర్థుడు. మనం ద్రోణుడిని ఎదుర్కొంటాం" అన్నాడు. కృష్ణుడి మాట విన్న అర్జునుడు ఘటోత్కచుడిని పిలిచి "కుమారా ఘటోత్కచా! కర్ణుడి పరాక్రమానికి పాండవ సేన చెదిరి పోతుంది. నీవు నీ పరాక్రమాన్ని ప్రదర్శించి అతన్ని అడ్డుకో. రాత్రి సమయంలో కర్ణుడు నీ అంత సమర్థవంతంగా యుద్ధం చేయలేడు. కనుక నీవు అతన్ని కట్టడి చేయగలవు. నీవు కర్ణుడిని ఎదుర్కొని నీ తండ్రుల పేరు నిలుపు" అన్నాడు. ఘటోత్కచుడు అర్జునుడికి నమస్కరించి కర్ణుడిని ఎదుర్కొనటానికి వెళ్ళాడు.

ఆ సమయంలో జటాసురుడి కుమారుడైన అలంబసుడు సుయోధనుడి వద్దకు వచ్చి "రారాజా! నాకు ఎప్పటి నుండో పాండవుల మీద పగ ఉన్నది. మీరు అనుజ్ఞ ఇస్తే పాండవులను సంహరించగలను అన్నాడు. సుయోధనుడు ఆనందపరవశుడై అందుకు అంగీకరించాడు. ద్రోణుడి తొలినాటి యుద్ధంలో రాక్షసవీరుడైన ఘటోత్కచుడు మరో రాక్షసుడైన అలంబుసుడితో పోరుకు దిగాడు. ఇరువురు మొదట విల్లంబులతో యుద్ధం మొదలు పెట్టారు. ఆ తరువాత రాక్షస మాయలు ప్రయోగించి యుద్ధం చేయసాగారు. ఒకరు సర్పంగా మారితే మరొకరు గరుడునిగా మారారు. ఒకడు ఏనుగుగా మారితే వేరొకరు సింహంగా మారారు. ఒకరికి ఒకరు తీసి పోకుండా యుద్ధం చేయసాగారు. చివరికి ముష్టి యుద్ధానికి దిగారు. ఘటోత్కచుడు అలంబసుడిని కిందకు తోసి గుండెల మీద

కాలు పెట్టి అలంబసుడి తల గుండ్రంగా తిప్పి అతడి తల తెంచాడు. ఆ తలను తీసి సుయోధనుడి రథంమీద విసిరాడు. అది చూసి ఆశ్చర్య పోతున్న సుయోధనుడితో "ఓ సుయోధనా! ఇది నీ స్నేహితుడైన అలంబసుడి తల ఇంకొంచెం సేపటికి కర్ణుడి తల నీ రథం మీదకు వేస్తాను. నీ వంతు వచ్చినప్పుడు నీ తల విసరగలను. నేను భీమసేనుడి కుమారుడినని తెలుసుకదా! జాగ్రత్త" అని గర్జించాడు.

సైంధవ వధానంతరం జరిగిన యుద్ధంలో ఘటోత్కచుడు అశ్వత్థామను అడ్డుకున్నాడు. ఇరువురి మధ్య భయంకర యుద్ధం జరిగింది. అశ్వత్థామ పదునైన బాణాలతో ఘటోత్కచుణ్ణి గాయపరిచాడు. కుపితుడైన ఘటోత్కచుడు చక్రాయుధాన్ని ప్రయోగించాడు. దాన్ని అశ్వత్థామ మధ్యలోనే త్రుంచివేశాడు. అదే సమయంలో ఘటోత్కచుడి కొడుకు అంజనపర్వుడు వచ్చి అశ్వత్థామతో తలపడ్డాడు. ఘటోత్కచుడు మిగిలిన శత్రువులతో యుద్ధం చేయసాగాడు. అశ్వత్థామ తన కొడుకు అంజనపర్వుణ్ణి సంహరించడం చూసి ఘటోత్కచుడు వచ్చి మళ్ళీ అశ్వత్థామతో తలపడ్డాడు. అశ్వత్థామ ఘటోత్కచునిపై బాణవృష్టి కురిపించాడు. ఘటోత్కచుడు మాయాశక్తిచే పెరిగి పర్వతాకారాన్ని దాల్చాడు. తర్వాత మేఘాకృతిని పొందాడు. కౌరవ సేనలను నుగ్గు నుగ్గు చేయసాగాడు. ఘటోత్కచుడు అశ్వత్థామపై పరిఘాయుధాన్ని ప్రయోగించాడు. అప్పటికే చీకట్లు ఆవరించాయి.

ద్రోణుడి ఐదవనాటి యుద్ధంలో ఘటోత్కచుడు కర్ణుణ్ణి ఎదిరించాడు. తన మాయాశక్తితో కర్ణుణ్ణి ముప్పుతిప్పలు పెట్టాడు. కౌరవ సేనను చీల్చి చెండాడాడు. సైనికులనేకులు చనిపోయారు. రణరంగమంతా శవాలతో నిండిపోయింది. అయినా కర్ణుడు తన దివ్యాస్త్రాలతో ఘటోత్కచుని మాయలు పటాపంచలు చేస్తూ తన్ను తాను రక్షించుకోసాగాడు. ఆ భయానక పరిస్థితిని చూచి కర్ణుడి మరణం కూడా తథ్యమని భావించారందరూ. కౌరవపక్షం అంతా కలిసి కర్ణుడికి ఇంద్రుడిచ్చిన మహాశక్తి ఆయుధాన్ని ప్రయోగించమని కోరారు. ఇంతలో ఘటోత్కచుడు కర్ణుని వధించే తలంపుతో ముందుకు రాసాగాడు. కర్ణుడు కూడా తన మరణం తప్పదని భావించాడు. భయంకరాకారంతో తన వైపు వస్తున్న ఘటోత్కచుడిని చూసి కర్ణుడు అతడి మీద పదునైన బాణాలు గుప్పించాడు. ఇరువురు ఒకరికి ఒకరు తీసిపోకుండా యుద్ధం చేస్తున్నారు. కర్ణుడు ప్రయోగించిన దివ్యాస్త్రాలను ఘటోత్కచుడు తిప్పికొట్టాడు. ఘటోత్కచుడు ప్రయోగించిన అస్త్రాలు కర్ణుడు తిప్పి కొడుతున్నాడు. ఘటోత్కచుడు మాయా యుద్ధం ప్రకటించి మాయా సైన్యం సృష్టించాడు. ఆ మాయా సైన్యం కౌరవులు అది వరకు చూడని వివిధ ఆయుధాలను కౌరవసేనల మీద ప్రయోగించారు. ఆ ఆయుధ ధాటికి కౌరవ సేన పారి పోయింది. ఘటోత్కచుడు కర్ణుడి మీద చక్రాయుధాన్ని ప్రయోగించాడు. కర్ణుడు దానిని ఖండించాడు. ఘటోత్కచుడు తన గదను కర్ణుడిపై విసిరాడు. కర్ణుడు దానిని ముక్కలు చేసాడు. ఘటోత్కచుడు ఆకాశానికి ఎగిరి రాళ్ళను, చెట్లను వర్షంలా కురిపించాడు. కర్ణుడు వాటిని నుగ్గునుగ్గు చేస్తున్నాడు. ఘటోత్కచుడు కిందికి దిగి తన రథాన్ని అధిరోహించి కర్ణుడిని ఎదుర్కొన్నాడు. కర్ణుడు వెంటనే ఘటోత్కచుడి సారథిని, గుర్రాలను చంపి రథాన్ని ముక్కలుచేసి ఘటోత్కచుడి శరీరం నిండా పదునైన బాణాలు నాటాడు. ఘటోత్కచుడు నోరు గుహలా తెరిచి కర్ణుడు వేసిన బాణాలన్నిటినీ మింగాడు. కర్ణుడు అతడి ముఖం నిండా బాణాలతో నింపాడు. ఘటోత్కచుడు మరణించాడని అందరూ అనుకుంటున్న సమయంలో ఘటోత్కచుడు తేరుకుని కర్ణుడి రథాశ్వాలను చంపి అతడి విల్లు ముక్కలు చేసాడు.

కర్ణుడు మీద ఘటోత్కచుడు పైచేయిగా ఉన్న సమయంలో బకాసురుడి తమ్ముడు అలాయుధుడు సుయోధనుడి వద్దకు వచ్చి "సుయోధనా! మా అన్న బకాసురుడిని చంపిన భీముని మీద ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాను. నాకు అనుమతి ఇవ్వు" అన్నాడు. సుయోధనుడు ఆలోచించాడు. ఘటోత్కచుడు కర్ణుని మీద పైచేయిగా ఉన్నాడు. కృపాచార్యుడు, అశ్వత్థామ ఆశ్చర్యంగా యుద్ధాన్ని తిలకిస్తున్నారు. అందరూ కర్ణుని మీద ఆశలు వదులుకున్న తరుణంలో అలాయుధునికి అనుజ్ఞ ఇవ్వడం మంచిదని అనుకుని "అలాయుధా! నీవు వెంటనే నీ శత్రువైన భీముని కుమారుడైన ఘటోత్కచుడితో యుద్ధం చేసి ఓడించి తరువాత భీముని మీద అతడి అన్నదమ్ముల మీద ప్రతీకారం తీర్చుకో" అన్నాడు. ఆ మాటకు సంతోషించిన అలాయుధుడు తన రాక్షస సైన్యంతో ఘటోత్కచుడిని ఎదుర్కొన్నాడు. ఘటోత్కచుడు అలాయుధుల మధ్య యుద్ధం మొదలైంది. సమ ఉజ్జీలైన ఇరువురు రాక్షస వీరులు ఒకరికొకరు తీసిపోకుండా యుద్ధం చేస్తున్నారు. కర్ణుడు అక్కడ నుంచి తప్పుకుని భీమునితో యుద్ధం చేయటానికి వెళ్ళాడు. భీముడు కర్ణుడిని దాటుకుని తన కుమారుడైన ఘటోత్కచుడి వద్దకు వెళ్ళాడు. అలాయుధుని అనుచరులైన రాక్షస వీరులు ఒక్కొక్కరుగా భీమసేనుడిని చుట్టుముట్టారు. భీమసేనుడు వారందరిని ఒక్కసారిగా చంపాడు. అలా యుధుడు ఒంటరిగా యుద్ధం చేస్తూ తన సేనలను పాంచాల

సేనలతో యుద్ధానికి ప్రేరేపించాడు. అది చూసిన కృష్ణుడు "అర్జునా! రాత్రి పూట రాక్షసులకు బలం ఎక్కువ కనుక సాత్యకి, నకులసహదేవులను వారితో యుద్ధం చేయడానికి పంపు. కర్ణుడి మీదకు ధృష్టద్యుమ్న శిఖండులను పంపి నీవు ద్రోణునితో పోరాడు" అన్నాడు. భీముడు అలసి పోవడం గమనించిన కృష్ణుడు ఘటోత్కచుడిని పిలిచి "నాయనా! ఘటోత్కచా! నీ తండ్రి భీమసేనుడు అలాయుధుడితో పోరాడి అలసి పోయాడు. ఇక నీవు వెళ్ళి అలాయుధుని ఎదుర్కో" అని పంపాడు. వెంటనే ఘటోత్కచుడు కర్ణుడిని వదిలి అలాయుధుని ఎదుర్కొన్నాడు. అతడితో నకులుడు మొదలైన పాండవయోధులు చేరి రాక్షస సేనను తరిమారు. కర్ణుడు పాంచాల సేనలతో పోరుతున్నాడు. అది చూసి భీముడు కర్ణుడిని ఎదుర్కొన్నాడు.

అలాయుధుడు ఘటోత్కచుడి మీద ఒక పరిఘను విసిరి అతడిని మూర్ఛిల్లజేశాడు. ఘటోత్కచుడు వెంటనే తేరుకుని తన గదను గిరిగిరా తిప్పి అలాయుధుని మీద విసిరాడు. ఆ గద అలాయుధుని సారథిని, రథాశ్వాలను, ధ్వజాన్ని, రథాన్ని నాశనం చేసింది. వెంటనే అలాయుధుడు ఒక మేఘంగా మారి ఆకాశం నుంచి నెత్తురు కురిపించాడు. ఘటోత్కచుడు కూడా ఆకాశానికి ఎగిరి అలాయుధుని మాయను తిప్పి కొట్టాడు. తరువాత రాక్షస వీరులు భూమికి దిగి రాళ్ళతో, చెట్లతో యుద్ధం చేయసాగారు. అలాయుధుడు కత్తి తీసుకుని ఘటోత్కచుడిని ఎదుర్కొన్నాడు. ఘటోత్కచుడు కూడా కత్తి తీసుకుని అలాయుధుడిని ఎదుర్కొన్నాడు. చివరికి ఘటోత్కచుడు అలాయుధుడిని కింద పడవేసి అతడి కంఠాన్ని తెగనరికి సింహనాదం చేసాడు. పాండవ సైన్యం ఆనందోత్సాహాలతో మిన్నంటేలా పాండవసైన్యం భేరీ నాదాలు చేసారు. ఘటోత్కచుడు అలాయుధుని తల తీసుకుని సుయోధనుడి రథం మీదకు విసిరాడు. అది చూసి సుయోధనుడు చింతాక్రాంతుడయ్యాడు. తరువాత ఘటోత్కచుడు పాండవ సేనలను నాశనం చేస్తున్న కర్ణుడిని ఎదుర్కొన్నాడు.

కర్ణుడు తనను ఎదుర్కొన్న ఘటోత్కచుడి రథాశ్వాలను చంపాడు. వెంటనే ఘటోత్కచుడు రథంతో సహా మాయం అయ్యాడు. ఘటోత్కచుడు ఎవరి ముందు ప్రత్యక్షమై ఎవరిని చంపుతాడో అని కౌరవసేనలో భయాందోళనలు మొదలయ్యాయి. ఘటోత్కచుడు మేఘంలాగా మారి ఆకాశంనుంచి కౌరవ సేన మీద పెద్ద పెద్ద బండరాళ్ళు విసరి కౌరవసేనను, రథాలను నాశనం చేస్తున్నాడు. ఏ వైపు నుండి బండరాళ్ళు పడతాయోనని కురుసేన బెదిరి పోతున్నారు. కాని కర్ణుడు మాత్రం ధైర్యంగా నిలబడి తన దివ్యాస్త్రాలతో రాక్షస మాయను విచ్ఛిన్నం చేస్తున్నాడు. కర్ణుడు రాళ్ళ వాన కురిపిస్తున్న మేఘాన్ని విచ్ఛిన్నం చేయడంతో కౌరవసేనలో ధైర్యం వచ్చింది. వారు కర్ణుడితో "కర్ణా! నీవు మహా వీరుడవు. నీవు లేకుంటే రాక్షస మాయను విచ్ఛిన్నం చేయలేము. కాని నిన్ను నీవు కాపాడుకోవాలంటే ఘటోత్కచుడిని సంహరించక తప్పదు. కనుక ఇంద్రుడు నీ కవచకుండలాలు దానంగా పరిగ్రహించిన తరుణంలో ప్రసాదించిన అమోఘమైన మహాశక్తి ఆయుధాన్ని ప్రయోగించి అతడిని సంహరించు. దానిని ఎప్పుడో భీమార్జునులను చంపడానికి దాచి ఏం ప్రయోజనం. మనం అప్పటి వరకు ఘటోత్కచుడి ధాటికి ప్రాణాలతో ఉండాలి కదా! కనుక ఆ మహాశక్తి ఆయుధాన్ని ఘటోత్కచుడి మీద ప్రయోగించు" అని కర్ణుడిపై ఒత్తిడి తెచ్చారు. ఆ సమయంలో ఘటోత్కచుడు గదతో కర్ణుని మీద కలబడి అతడి రథాన్ని విరిచాడు. రథ విహీనుడై నిలబడిన కర్ణుడిని చంపడానికి గద ఎత్తి నిలబడిన ఘటోత్కచుడి చేతిలో చావు తప్పదనుకుని గత్యంతరంలేని పరిస్థితిలో ఇంద్రుడు ప్రసాదించిన మహాశక్తి ఆయుధాన్ని ఘటోత్కచుడి మీద ప్రయోగించాడు. ఇంద్ర దత్తమైన ఆ ఆయుధం మహా భయంకరమైంది. దానిని ప్రయోగించిన తరువాత ఒక్కరిని మాత్రమే సంహరించి తిరిగి ఇంద్రుని వద్దకు చేరుతుంది. అర్జునుడి మీద ప్రయోగించాలని భద్రంగా ఉంచిన ఆ ఆయుధాన్ని కర్ణుడు ఘటోత్కచుడిని లక్ష్యంగా చేసి ప్రయోగించాడు. తన మీదకు దూసుకు వస్తున్న ఆ శక్తి ఆయుధాన్ని చూసి ఘటోత్కచుడు భయపడ్డాడు. ఆ శక్తి ఆయుధం ఘటోత్కచుడి మాయశక్తులను హరించి అతడి గుండెను చీల్చుకుంటూ బయటకు వెళ్ళింది. ఆ దెబ్బకు ఒక మహావీరుని ప్రాణాలు అనంతవాయువులలో కలిసిపోయాయి. కౌరవసేనలు ఆనందోత్సాహాలతో సింహనాదాలు చేస్తూ హర్షధ్వానాలు చేయసాగారు. అందరూ కర్ణుడిని పలు విధాల శ్లాఘించారు. సుయోధనుడు పరుగు పరుగున వచ్చి కర్ణుడిని కౌగలించుకున్నాడు.

కర్ణుడి చేతిలో ఘటోత్కచుడు చావకపోయినట్లయితే, అతడిని చంపటానికి భగవత్స్వరూపుడైన కృష్ణుడు మరో అవతారం ఎత్త వలసి వచ్చేదని ఉద్దేశంతో, మాయోపాయము చేత కర్ణుని చేతిలో ఘటోత్కచుడు చంపబడ్డాడు. ఘటోత్కచుడు బ్రతికివుంటే భారతయుద్ధం మరోలా వుండేది. ఘటోత్కచుడి మరణ వార్త విన్న పాండవులు కన్నీరు మున్నీరుగా విలపించారు. భీమసేనుడి దుఃఖానికి అంతులేదు. కాని కృష్ణుడు రథం మీద నిలబడి నాట్యమాడసాగాడు. కేరింతలు

కొట్టి సింహనాదం చేసి ఆనందంతో పాంచజన్యం పూరించాడు. కృష్ణుడి విపరీత ప్రవర్తన చూసి అర్జునుడు ఆశ్చర్యపోతూ "కృష్ణా! ఆపు ఏమిటిది, మేమంతా ఘటోత్కచుడి మరణానికి విలపిస్తుంటే నీవు ఆనందంతో గంతులు వేస్తున్నావు. ఇక చాలు ఆపు ఎవరన్నా చూస్తే నవ్వుతారు" అన్నాడు ఈసడింపుగా. కాని కృష్ణుడు తన ఆనంద హేల ఆపక అలా పాడుతూ ఆనందంతో గెంతుతూ ఉన్నాడు. అంతలో అర్జునుడు తెలివి తెచ్చుకుని కృష్ణునితో "కృష్ణా! నీవు అన్నీ తెలిసిన వాడివి. మహానుభావుడివి నీ వింత ప్రవర్తనకు ఏదో కారణం ఉంటుంది నాకు చెప్పవా" అన్నాడు. అప్పుడు కృష్ణుడు "అర్జునా! నీ తండ్రి నీ క్షేమం కోరి కర్ణుడి వద్ద నుండి కవచకుండలాలు దానంగా పరిగ్రహించాడు. దానికి ప్రతిఫలంగా కర్ణుడికి ఒక మహత్తర శక్తిని కానుకగా ఇచ్చాడు. అది ఒకసారి ప్రయోగిస్తే ఒకరిని మాత్రమే చంపి తిరిగి ఇంద్రుణ్ణి చేరుతుంది. దానిని కర్ణుడు నిన్ను చంపడానికి మాత్రమే దాచుకున్నాడు. కాని గత్యంతరం లేని పరిస్థితిలో కర్ణుడు దానిని ఘటోత్కచుడి మీద ప్రయోగించాడు. కనుక ఇక కర్ణుడు నిన్ను ఏమీ చేయలేడు. అర్జునా! కర్ణుడు దైవాంశ సంభూతుడు, సామాన్యుడు కాడు. అతడి వద్ద ఇంద్రుడు ఇచ్చిన శక్తి ఉన్నంతవరకు నా సుదర్శన చక్రం కాని నీ గాండీవం కాని ఏమి చేయలేదు. నీ తండ్రి కర్ణుడి కవచ కుండలాలు పరిగ్రహించకున్నా అతడిని నీవే కాదు ముల్లోకాలలో ఎవరూ ఏమీ చేయలేరు. అతడిప్పుడు సాధారణ మానవుడయ్యాడు కనుక అతడిని ఇక నీవు సులభంగా జయించ వచ్చు. ఇది నాకు సంతోషం కాదా!" అన్నాడు. నేను జరాసంధుణ్ణి, శిశుపాలుణ్ణి నీ కోసం చంపించాను. వారు సుయోధనుడితో చేరి నిన్ను ఎదుర్కొనేవారు. వారందరూ కర్ణుడితో కలిస్తే జయించటం అసాధ్యం. ఇక ఘటోత్కచుడు ఎంత? భీముడి కుమారుడైనా ఘటోత్కచుడు రాక్షస వంశ సంజాతుడు. ధర్మద్వేషం, హరిద్వేషం అతడి నరనరాలలో జీర్ణించుకుని ఉంది. అతడు బ్రతికి ఉన్నా ఎప్పటికైనా నా మీద తిరగబడగలడు. అప్పుడు నేను చేయవలసిన పని ఇప్పుడు కర్ణుడు చేశాడు. నీవు నాకు అత్యంత ఆప్తుడవు నీ క్షేమమే నాకు ముఖ్యం. ఇక నీకు కర్ణుడు హాని చేయజాలడు.

ఘటోత్కచుడి మరణానికి దుఃఖంతో ధర్మరాజు రథం మీద కూలబడి రోదిస్తున్నాడు. కృష్ణుడు ధర్మరాజు దగ్గరకు వెళ్ళి "ధర్మనందనా! ఏమిటీ వెర్రి. యుద్ధంలో వీరులు మరణించరా! అందుకు ఇంత చింతించ తగునా! నీవిలా చింతిస్తే సైన్యాన్ని నడుపగల వాడెవడు? నీ సోదరులను ఓదార్చగలవారెవరు లే వారిని ఓదార్చి యుద్ధసన్నద్ధులను చేయి" అన్నాడు. "నీకు తెలియనిది ఏముంది కృష్ణా ఘటోత్కచుడికి మాపై ఎంత ప్రేమాభిమానాలున్నాయో మమ్మల్ని ఎంత గౌరవిస్తాడో. అరణ్యవాస సమయంలో మాకు ఎంత సహకరించాడో, నాకు సహదేవునికన్నా కూడా ఘటోత్కచుని మీదనే ప్రేమ ఎక్కువ. అటువంటి ఘటోత్కచుడు మరణిస్తే దుఃఖించక ఎలా ఉండగలను" అన్నాడు ధర్మరాజు. ఘటోత్కచుడి వీరమరణంతో చింతిస్తూ ఒక్కసారిగా కోపావేశంతో ఉగ్రుడై యుద్ధభూమికి వెళ్తున్న ధర్మరాజుకు వ్యాసమహర్షి ఎదురుపడ్డాడు. ధర్మరాజు వ్యాసుడికి నమస్కరించాడు. వ్యాసుడు "ధర్మనందనా! కర్ణుడు శక్తి ఆయుధాన్ని అర్జునుడిని చంపడానికి ఉంచాడు. అది ఇప్పుడు ఘటోత్కచుడి మీద ప్రయోగించబడింది, లేకుంటే అర్జునుడిని చంపి ఉండేవాడు. అది జరిగి ఉంటే నీ దుఃఖం వర్ణించనలవి కాదు. ఇప్పుడు నీవు కొద్ది దుఃఖంతో బయటపడటం మంచికే జరిగింది. కనుక అకారణంగా కోపం తెచ్చుకొనక వివేకంగా ఆలోచించి నీవారినందరిని కలుపుకొని యుద్ధం కొనసాగించు. ఇంకొక విషయం చెప్తాను విను. నేటికి సరిగ్గా అయిదవ నాటికి నిన్ను విజయలక్ష్మి వరిస్తుంది. దీనిలో సందేహం లేదు" అన్నాడు. దీంతో ఘటోత్కచ మరణ దుఃఖాన్ని వీడి పాండవులు కౌరవులతో తమ ధర్మ యుద్ధాన్ని కొనసాగించి విజయాన్ని పొందారు.

**ముగింపు**

భక్తులకు ఎప్పుడో రాబోతున్న ఆపదకు విరుగుడు ముందుగానే కనిపెడతాడు భగవంతుడు. నిరంతరం ధర్మంపై ఎవరు అనురక్తులై ఉంటారో వాళ్ళకి పరమాత్మయొక్క విశేషమైన కృప సదా తోడుగా ఉంటూ, వాళ్ళు ఆపదలనుండి కాపాడబడతారనడానికి ఘటోత్కచుని పాత్రే తిరుగులేని నిదర్శనం.

**ఆధార గ్రంథాలు**

సుబ్రహ్మణ్యం, జి.వి. (సం.) 2006. కవిత్రయ విరచిత శ్రీ మదాంధ్ర మహాభారతము. తిరుపతి-తిరుమల తిరుపతి దేవస్థానములు.



ISBN
9 789354 198731

# తిలక్ సాహిత్యం – సందేశం

(శతజయంతి సప్తాహం - అంతర్జాతీయ సదస్సు వ్యాసాలు)



యోగివేమన విశ్వవిద్యాలయం, కడప

మరియు

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, అమరావతి

**TILAK SAHITYAM - SANDESAM**
***(International Webinar Proceedings)***

***Honoray Editor:***
**Prof. M. Surya Kalavathi**
**Vice-Chancellor, Yogi Vemana University, Kadapa-516 001**

***Main Editor:***
**Prof. D. Vijaya Raghava Prasad**
**Registrar, Yogi Vemana University, Kadapa-516 001**

***Editor:***
**Dr. N. Eswara Reddy**
**Associate Professor & Head**
**Department of Telugu, Yogi Vemana University, Kadapa -516 001**

***Co-Editors:***
**Dr. P.C. Venkateswarlu**
**Associate Professor, ORI, S.V.University, Tirupati -517 501**

**Dr. Sri Ganesh**
**Language Scientist, Haidleberg University, Germany.**

***Assistant Editor:***
**Dr. T. Venkataswamy**
**Assistant Editor, Centre for Publications**
**Dravidian University, Kuppam - 517 426**

**No. of Pages: xviii + 238**

© Editor

**First Edition : 2021**

**No. of Copies : 500**

**Price: Rs.250/-**

***For Copies:***
**1) The Registrar**
Yogi Vemana University, Kadapa-516001

**ISBN: 978-81-921672-3-7**

***Printing :***
**Vijayavani Printers**
**Chowdepalli - 517 257**

7. తిలక్ కవిత్వతత్త్వం
- ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు 46

8. తిలక్ కథల్లో స్త్రీపురుష సంబంధాలు
- ఆచార్య కిన్నెర శ్రీదేవి 55

9. తిలక్ కవిత - నవ్యత
- ఆచార్య ఎన్.వి. కృష్ణారావు 62

10. తిలక్ కవిత్వం - అలంకార వైవిధ్యం
- ఆచార్య పి.ఆర్. హరినాథ్ 81

11. తిలక్ "అమృతం కురిసిన రాత్రి"-వస్తువిశ్లేషణ
- ఆచార్య విస్తాలి శంకరరావు 85

12. దేవరకొండ బాలగంగాధర తిలక్ సాహిత్యంపై
పాశ్చాత్య ప్రభావం : ఒక విశ్లేషణ
- ఆచార్య పి. పద్మ 99

13. తిలక్ కథలు - మానవీయత
- డా॥ ఎల్. విజయ కృష్ణారెడ్డి 119

14. నవనవాలైన ఊహావర్ణార్ణవాలమీద
ఉదయించిన సూర్యుడు తిలక్
- డాక్టర్ వైదేహి శశిధర్, M.D. 125

15. తిలక్ కథలు - పాత్రచిత్రణ
- డా॥ పాలెం రమాదేవి 132

16. తిలక్ నాటికలు - సామాజిక నేపథ్యం
- డా॥ మూల మల్లికార్జునరెడ్డి 139

17. తిలక్ నాటికలు - వస్తు విశ్లేషణ
- డా॥ జి. పార్వతి 144

18. తిలక్ "అమృతం కురిసిన రాత్రి" అనుభూతి-అభివ్యక్తి
- డా॥ పి. విజయకుమార్ 151

**19. సాలెగూడు సామాజిక గోడు**
- డా॥ డి. నల్లన్న 169

**20. తిలక్ రచనలు - ఏకపాత్ర**
- డా॥ తోట వెంకటస్వామి 174

**21. తిలక్ వ్యాసాలు - సాహిత్య సైద్ధాంతిక ప్రతిపాదనలు**
- డా॥ టి. రాజశేఖర్ 178

**22. తిలక్ లేఖా సాహిత్యం**
- ఎ. రాజయ్య 188

**23. సౌందర్యానికి నిలువెత్తు నిదర్శనం తిలక్ కవిత్వం**
- ఎస్.పి. యూసుఫ్, ఎం.సి.జె. 197

**24. తిలక్ కథలు - కవిత్మాక శైలి**
- డా॥ వినోదిని మదాసు 204

**25. తిలక్ కథలు-శిల్పసౌందర్యం**
- డా॥ పి.సి. వెంకటేశ్వర్లు 208

**26. తిలక్ సాహిత్యం - సందేశం**
- డా॥ ఎన్. ఈశ్వరరెడ్డి 224

ఈ పుస్తకంలో ఉన్న వ్యాసాలలోని అభిప్రాయాలు ఆయా వ్యాసకర్తలవే.

- సంపాదకులు

# 20. తిలక్ రచనలు - ఏకపాత్ర

- డా॥ తోట వెంకటస్వామి

తిలక్ సాహిత్యం మొత్తం అంటే లభ్యమైన రచనలనన్నీ మనసు ఫౌండేషన్ వాళ్లు వేశారు. ఇక ఏకపాత్ర అన్నారు కాబట్టి, తిలక్ రాసిన నాటికలు, నాటకాలలో చూస్తే పాదుకా పట్టాభిషేకంలోని 'భరతుని ఏకపాత్రాభినయము' ఒక్కటే కనిపిస్తుంది. దానిపైననే నేను ప్రసంగిస్తాను.

పూర్వం ఏకపాత్రాభినయాలు బహుళంగా వేసేవారు. ఆ పాత్రే కథను మొత్తం నడుపుకుంటూ తెర వెనుక నుండే అవసరమైన కథా సూచనతో, పాత్ర సంబంధమైన వ్యవహారాన్నో, కథతో ముడివడిన ఒకటిరెండు సంభాషణలో చేస్తుండగా, తెరమీది పాత్ర భావోద్వేగాన్ని ప్రదర్శించటం ఈ ఏకపాత్రలోని విశిష్టత.

ఇక ప్రస్తుతానికి వస్తే శ్రీరామపట్టాభిషేకం జరుగనీయకుండా కైక దశరథుని వరాలడిగి, వనవాసాలకు రాముని పంపే సందర్భంలో భరతుడు లేడు. తన మేనమామగారి ఇంట్లో ఉన్నాడు. దశరథ మరణానంతరం, వశిష్ఠులవారి ఆనతి మేరకు భరతుడిని అయోధ్యకు రప్పిస్తారు. దశరథుని మరణవార్త అయోధ్యాపుర మందిరానికి వచ్చేవరకు భరతునికి తెలియదు వచ్చి తెలుసుకున్నాక, దెబ్బమీద దెబ్బలా శ్రీరాముని వనవాసము, తల్లి వరాలు, తండ్రిమరణం భరతుని హృదయాన్ని పీడించాయి. అప్పటి భరతుని భావోద్వేగాలే ఈ పాదుకా పట్టాభిషేకంలోని భరతుని ఏకపాత్రాభినయం.

